





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 353 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 26 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :353 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 26 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఇది ఆరంభం మాత్రమే

- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని

వివరాలు 2లో..

## ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...
# బోర్డులు ఏర్పాటు చేయాలి

- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- బస్సులకు ముందు, వెనుక వైపులా బోర్డులు పెట్టాలని సీఎం ఆదేశం
- పథకం విజయవంతం చేసిన మహిళలకు చంద్రబాబు ధన్యవాదాలు
- ఆర్టీసీలో 100 శాతానికి చేరిన ఆక్యుపెన్సీ రేషియో
- మహిళా ప్రయాణికుల శాతం 40 నుంచి 65 శాతానికి పెరుగుదల




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రవేశపెట్టిన 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకానికి మరో కీలకమైన సాంకేతిక హంగు చేరనుంది. ఇకపై మహిళలు బస్టాపుల్లో బస్సుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా, తమ స్మార్ట్‌ఫోన్లలోనే బస్సు ఎక్కడుందో తెలుసుకునేలా 'లైవ్ ట్రాకింగ్' వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలో ఆర్టీసీ పనితీరుపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే, మహిళలు తమ ప్రయాణ సమయాన్ని కచ్చితంగా ప్లాన్ చేసుకోవడానికి వీలు కలుగుతుందని, ఇది వారి సమయాన్ని ఆదా చేయడమే కాకుండా భద్రతను కూడా పెంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

**ముందుగా గుంటూరులో పైలట్ ప్రాజెక్ట్**

లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించగా, రాబోయే రెండు మూడు రోజుల్లోనే గుంటూరు డిపో పరిధిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తామని ఆర్టీసీ అధికారులు బదులిచ్చారు. అక్కడి ఫలితాలను బట్టి, దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని స్త్రీ శక్తి బస్సులకు ఈ సదుపాయాన్ని విస్తరిస్తామని వారు ముఖ్యమంత్రికి వివరించారు. దీనితో పాటు,

వివరాలు 2లో..

## ఎల్ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...
### అప్రమత్తమైన భారత బలగాలు



- జమ్మూ కశ్మీర్ సరిహద్దులో పాక్ డ్రోన్ల సంచారం
- రాజౌరీ జిల్లాలోని పలు సెక్టార్లలో డ్రోన్లను గుర్తించిన భద్రతా బలగాలు
- నిఘా కోసమేనని అనుమానిస్తున్న అధికారులు
- కాసేపు చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు పయనం
- నియంత్రణ రేఖ వెంబడి భద్రతను కట్టుదిట్టం చేసిన సైన్యం

వివరాలు 2లో..

## కోనసీమకు కేరళ కళ... పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం




- కోనసీమకు రైల్వే లైన్ లేకపోవడం చాలా దురదృష్టకరమన్న మాధవ్
- బాలయోగి హయాంలోనే రైల్వే లైన్‌కు సర్వే జరిగిందని వెల్లడి
- టెంపుల్ టూరిజం అభివృద్ధిపై దేవాదాయశాఖ దృష్టి పెట్టాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**కోనసీమ ప్రాంతాన్ని పర్యాటకంగా కేరళ తరహాలో అభివృద్ధి చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. ఈరోజు అమలాపురంలో జరిగిన 'చాయ్ పే చర్చ', పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కోనసీమ సహజ

వివరాలు 2లో..

## సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మ

- పాక్‌లో అప్రకటిత సైనిక పాలనపై సంచలన నివేదిక
- అధికారాన్ని చేజిక్కించుకున్న ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్
- ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వ పాలన అంటూ విశ్లేషణ
- ఎన్నికల్లో రిగ్గింగ్, చట్టసభలు పూర్తిగా నిర్వీర్యం
- తన పదవీకాలాన్ని తానే పొడిగించుకున్న సైన్యాధిపతి
- ప్రధాని, పార్లమెంట్ కేవలం నామమాత్రమేనని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**గతంలో సైనిక పాలకులు రక్తపాతం ద్వారా అధికారాన్ని చేజి క్కించుకోగా, ప్రస్తుత ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఎలాంటి ఆర్భాటం లేకుండానే దానిని సొంతం చేసుకున్నారని ఒక నివే దిక సంచలన విషయాలు వెల్లడించింది.

వివరాలు 2లో..

## ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?
### నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

- ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై ఒవైసీ తీవ్ర అభ్యంతరం
- దేశంలో పోలీసు రాజ్యం సృష్టించేందుకే ఈ ప్రయత్నమని విమర్శ
- అరెస్టైన నేతలు బీజేపీలో చేరకుండా చట్టం చేయగలరా? అని సవాల్



**పెన్ పవర్ డెస్క్:**ప్రధానమంత్రిని పదవి నుంచి తొలగించే అధికారం రాష్ట్రపతికి నిజంగా ఉంటుందా? అని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్రం ప్రతిపాదిస్తున్న బిల్లులను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విఘాతం కలిగించేలా ఉన్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రిమండలి సలహా మేరకే రాష్ట్రపతి నడుచుకోవాలని

వివరాలు 2లో..

## అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం



- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం నేడు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత

వివరాలు 2లో..

## ఆ విషయంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు

- పోలవరంపై చర్చకు రావాలని అంబటి సవాల్ విసరడం సిగ్గుచేటన్న నిమ్మల
- అబద్ధాలు చెప్పడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చని వ్యాఖ్య
- మంత్రిగా పని చేసినా ప్రాజెక్టుపై అంబటికి అవగాహన లేదని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని, ఆయనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అంటూ అంబటి విసిరిన సవాల్‌పై ఆయన ఘాటుగా స్పందించారు. ప్రాజెక్టును పూర్తి చేయకుండా చేతులెత్తేసిన వ్యక్తి ఇప్పుడు చర్చకు

వివరాలు 2లో..

## ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్...



- రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం
- విజయవాడలో ఇంటింటికీ వెళ్లి కార్డులు అందజేసిన మంత్రి నాదెండ్ల మనోహర్
- మొత్తం 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు కొత్త కార్డులు
- సెప్టెంబర్ 15 నాటికి పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యం
- క్యూఆర్ కోడ్ స్కాన్‌తో పారదర్శకత, ఎక్కడైనా రేషన్ పొందే సౌకర్యం
- సందేహాల నివృత్తికి టోల్ ఫ్రీ నంబర్ 1967 ఏర్పాటు

వివరాలు 2లో..

## గతంలో ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం వారిని అవమానించడమే!




- దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ అప్పిరెడ్డి మండిపాటు
- ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరిస్తోందని విమర్శ
- తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరిక

వివరాలు 2లో..

## మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి

- వైద్య రంగంపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులకు కీలక ఆదేశాలు
- ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా విస్తరణ
- ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రణాళిక
- కుప్పంలో 45 రోజుల్లో ఉచిత వైద్య పరీక్షల పైలట్ ప్రాజెక్టు పూర్తికి ఆదేశం
- యోగా, నేచరోపతి ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు, యూనివర్సిటీ ఏర్పాటు యోచన



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త వైద్య కళాశాలలు, ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా-నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ ఔషధాలు లభించేలా చూడాలని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# స్థానిక యుద్ధంలో కారు స్పీడ్ అందుకోలేదా? బ్రేకులు తప్పవా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి.

**ఫామ్ హౌస్ కే పరిమితమయి...**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొనింది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు.

**రెండుగా చీలడంతో...**

ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

## ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్...

# బోర్డులు ఏర్పాటు చేయాలి

- మొదటి పేజీ తరువాయి

స్త్రీ శక్తి పథకం కింద నడుస్తున్న 8,458 బస్సులకు స్పష్టంగా కనిపించేలా ముందు, వెనుక భాగాల్లో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని కూడా సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు సంయమనంతో వ్యవహరించాలని ఆర్టీసీ సిబ్బందికి ఆయన సూచించారు.

**పథకం గ్రాండ్ సక్సెస్.. మహిళలకు సీఎం ధన్యవాదాలు**

'స్త్రీ శక్తి' పథకం అమలుపై ముఖ్యమంత్రి ఆరా తీయగా, ఇది అద్భుతమైన విజయం సాధించిందని అధికారులు తెలిపారు. పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతం మధ్య ఉండేదని, ఇప్పుడు రాష్ట్రంలోని 60 డిపోల పరిధిలో బస్సులు 100 శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వివరించారు. మహిళా ప్రయాణికుల సంఖ్య 40 శాతం నుంచి ఏకంగా 65 శాతానికి పెరిగిందని గణాంకాలతో సహా తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర మహిళలు ఎంతో చైతన్యవంతులని, ప్రభుత్వ పథకాలను బాధ్యతాయుతంగా సద్వినియోగం చేసుకుంటున్నారని ప్రశంసించారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, అవసరమైతేనే ప్రయాణాలు చేస్తూ మహిళలు ప్రభుత్వానికి సహకరిస్తున్నారు. వారి సహకారంతోనే ఈ పథకం ఇంత పెద్ద విజయం సాధించింది. వారందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు. గతంలో డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తే, ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చామని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల విద్యార్థినులు, మహిళలకు బస్ పాసుల కోసం క్యూ లైన్లలో నిలబడే శ్రమ తప్పిందని, ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. సమీక్షలో భాగంగా ఆర్టిక్యులేటెడ్ ఈ-బస్సుల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# సైన్యం చేతిలో పాకిస్థాన్.. ప్రధాని ఓ కీలుబొమ్మే

- మొదటి పేజీ తరువాయి

ఆయన ప్రజాస్వామ్య ముసుగులో ఆధునిక నియంతృత్వాన్ని పరిపూర్ణం చేశారని పేర్కొంది. పౌర ప్రభుత్వాన్ని కీలుబొమ్మగా మార్చి, దేశంలో అప్రకటిత సైనిక పాలన సాగిస్తున్నారని జియోపొలిటికల్ విశ్లేషకుడు మాటియో బియాంచి 'యూరోపియన్ టైమ్స్'లో రాసిన కథనంలో విశ్లేషించారు.

మాటియో బియాంచి కథనం ప్రకారం, 2022 నవంబర్‌లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అసిమ్ మునీర్ వ్యూహాత్మకంగా పాకిస్థాన్‌లోని ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకునే లక్ష్యంతో 2024 సాధారణ ఎన్నికలను పాక్ చరిత్రలోనే అత్యంత అనుమానాస్పదంగా నిర్వహించారు. సైన్యం చెప్పినట్లు నడుచుకునే విధేయులైన రాజకీయ నాయకులను అధికారంలో కూర్చోబెట్టారు. దీంతో, దేశ పార్లమెంట్ సైనిక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసే ఒక కమిటీగా మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. అధికార పీఠంపై షరీఫ్‌లు, భుట్టో-జర్దారీ కుటుంబాలు ఉన్నప్పటికీ, వారు కేవలం సైనిక పాలనకు పౌర ముసుగు వేయడానికే పరిమితమయ్యారని బియాంచి విశ్లేషించారు. నిజమైన అధికారం మొత్తం మునీర్ చేతుల్లోనే ఉందని, దేశంలో కీలక నిర్ణయాలన్నీ సైనిక ప్రధాన కార్యాలయంలోనే తీసుకుంటారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవహారాలను సైతం పౌర ప్రభుత్వ పర్యవేక్షణ లేకుండా, నేరుగా సైన్యం నియంత్రణలో ఉండే 'స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ కౌన్సిల్' (ఎస్ఐఎఫ్‌సీ) ద్వారా నడిపిస్తున్నారని వివరించారు. మునీర్ తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు అనేక చర్యలు తీసుకున్నారని ఆ నివేదిక తెలిపింది. 2025 మే నెలలో ఆయనకు 'ఫీల్డ్ మార్షల్' హోదా కల్పించారు. పాక్ సైన్యంలో పనిచేస్తున్న ఏ చీఫ్‌కు ఇప్పటివరకు ఈ హోదా దక్కలేదు. అంతేకాకుండా, దేశ రెండో అత్యున్నత సైనిక పురస్కారం 'హిలాల్-ఎ-జురత్'ను కూడా ఆయనే స్వీకరించారు. ఆర్మీ చీఫ్‌కు పైఅధికారి ఎవరూ ఉండనందున, ఇది తనకు తాను ఇచ్చుకున్న బహుమతి లాంటిదని బియాంచి అభిప్రాయపడ్డారు. ఇక 2024 నవంబర్‌లో, తన మూడేళ్ల పదవీకాలాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ పార్లమెంట్‌లో ఒక బిల్లును ఎలాంటి చర్చ లేకుండానే ఆమోదింపజేశారు. ప్రజాస్వామ్య ముసుగును కాపాడుతూనే, ఎన్నికలు, పార్లమెంట్, న్యాయవ్యవస్థ వంటి వ్యవస్థలను లోపల డొల్లగా మార్చారని ఆ నివేదిక పేర్కొంది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక దేశాధినేతగా కాకుండా, మునీర్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని మాటియో బియాంచి తన కథనంలో ముగించారు.

# మండలానికో 'జన ఔషధి' స్టోర్... బీసీ యువతకు ఉపాధి

- మొదటి పేజీ తరువాయి

భావిస్తున్న ముఖ్యమంత్రి... దీనికి సంబంధించి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సోమవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మెడిసిన్స్ లభించడమే కాకుండా, బీసీ యువతకు విస్తృతంగా ఉపాధి లభించేందుకు మార్గం సుగమం అయ్యింది.

**రూ.25 లక్షల వరకు వైద్య బీమాపై కసరత్తు**

ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ.25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా 1.43 కోట్ల కుటుంబాలకు మాత్రమే లబ్ది కలుగుతుండగా, దీనిని 1.63 కోట్ల కుటుంబాలకు వర్తించేలా మార్పులు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు.

**ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి**

ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని.... దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

**ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన**

వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు ఆసుపలకు రావడం కన్నా... అనారోగ్యం పాలవ్వకుండా ముందగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్య సూత్రాలు పాటించేలా అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు

**45 రోజుల్లోగా కుప్పంలో ఉచిత వైద్య పరీక్షలు**

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, శాంతిపురం, రామకుప్పంతో పాటు మరిన్ని ల్యాబ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు పెంచాలని స్పష్టం చేశారు.

**ప్రతీ గ్రామానికి 'ఆరోగ్య రథం'**

'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మోడల్ ఇంక్లూజివ్ సిటీగా అమరావతి**

పెర్కిన్స్ ఇండియా - ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలు వంటివి చేస్తామని చెప్పారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సూచించారు.

# ఎల్‌ఓసీ వద్దకు దూసుకొచ్చిన పాక్ డ్రోన్లు...

జమ్మూ కశ్మీర్ సరిహద్దులో మరోసారి కలకలం రేగింది. పాకిస్థాన్‌కు చెందిన సుమారు అరడజను డ్రోన్లు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వద్ద కనిపించడంతో భారత బలగాలు అప్రమత్తం అయ్యాయి. నిఘా కోసమే పాకిస్థాన్ ఈ డ్రోన్లను పంపి ఉంటుందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.

అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 24, ఆదివారం రాత్రి రాజౌరీ జిల్లాలోని సుందర్‌బనీ, కనుయియాన్, బల్జరోయి సెక్టార్లలో ఈ డ్రోన్ల కదలికలను గుర్తించారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ డ్రోన్లు ఎల్‌ఓసీ వద్ద కొద్దిసేపు గాల్లో చక్కర్లు కొట్టి తిరిగి పాక్ వైపు వెళ్లిపోయినట్లు భద్రతా సిబ్బంది తెలిపారు.

ఈ డ్రోన్లను నిఘా లేదా కీలక సమాచార సేకరణ కోసం పంపి ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అయితే, వీటి ద్వారా ఆయుధాలు గానీ, ఇతర పేలుడు పదార్థాలు గానీ జారవిడిచినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత సైన్యం, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వెంటనే రంగంలోకి దిగాయి. సరిహద్దు వెంబడి గస్తీని, నిఘాను మరింత కట్టుదిట్టం చేశాయి. గతంలోనూ పాకిస్థాన్ వైపు నుంచి ఇలాంటి డ్రోన్ల చొరబాట్లు జరిగిన సందర్భాలున్నాయి. సరిహద్దుల్లో ఉగ్రవాదుల కదలికలు, భారత సైనిక స్థావరాల సమాచారం తెలుసుకునేందుకే పాక్ ఈ చర్యలకు పాల్పడుతోందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తాజా ఘటనతో ఇరు దేశాల మధ్య సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్...

రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం విజయవాడ, పెనమలూరు ప్రాంతాల్లో స్వయంగా ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు కార్డులను అందజేసి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.42 కోట్ల మంది లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 15వ తేదీలోగా రాష్ట్రంలోని ప్రతి లబ్ధిదారుని ఇంటికి స్మార్ట్ కార్డును చేర్చేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో 5.90 లక్షల మందికి, కృష్ణా జిల్లాలో 5.17 లక్షల మందికి ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కొత్త కార్డుల ద్వారా లబ్ధిదారులు రాష్ట్రంలోని ఏ చౌకధరల దుకాణంలోనైనా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ స్మార్ట్ కార్డులో ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు ఎప్పుడు, ఎక్కడ సరుకులు తీసుకున్నాడనే సమాచారం నేరుగా ప్రభుత్వానికి చేరుతుందని, దీనివల్ల పంపిణీ వ్యవస్థలో పూర్తి పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాల ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా కందిపప్పు, పామాయిల్, గోధుమలు వంటివి సరఫరా చేస్తున్నామని, ఇందుకోసం పీఓఎస్ మిషన్లను కూడా అప్‌గ్రేడ్ చేశామని అన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల ప్రజల సౌకర్యం కోసం సబ్-రేషన్ డిపోల ఏర్పాటుపై ముఖ్యమంత్రితో చర్చిస్తున్నట్లు తెలిపారు. కార్డులో పేర్ల మార్పులు, చేర్పుల కోసం స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బోడే ప్రసాద్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానిని రాష్ట్రపతి తొలగించగలరా?

## నలుగురు మంత్రుల్ని అరెస్ట్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కూలిపోతుంది

- మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఒవైసీ గుర్తుచేశారు. అలాంటప్పుడు, దానికి విరుద్ధంగా ప్రధానిని తొలగించే అధికారాన్ని రాష్ట్రపతికి ఎలా కట్టబెడతారని ఆయన నిలదీశారు. ఏ రాష్ట్రపతి అయినా ప్రధానమంత్రిని రాజీనామా చేయించగలరా? అని పీటీఐతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. ఈ బిల్లుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కూడా కేంద్రం హరిస్తుందని ఒవైసీ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తలచుకుంటే ఏ రాష్ట్రంలోనైనా నలుగురైదుగురు మంత్రులను అరెస్టు చేయగలదని, అలా జరిగితే ఆ రాష్ట్ర ప్రభుత్వం సులభంగా కూలిపోతుందని ఆయన అన్నారు. "ఇక రాష్ట్రాలకు స్వేచ్ఛ ఎక్కడ ఉంటుంది? అంతా మీ నియంత్రణలోనే ఉంటుంది కదా" అని కేంద్రంపై మండిపడ్డారు. ఈ బిల్లుల ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో పోలీసు రాజ్యాన్ని సృష్టించాలని చూస్తోందని ఆయన విమర్శించారు. ఇది రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి విరుద్ధమని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను అస్థిరపరిచే ప్రయత్నమని దుయ్యబట్టారు. బీజేపీకి నిజంగా నైతిక విలువలపై నమ్మకం ఉంటే, అరెస్ట్ అయిన నాయకులు తమ పార్టీలో చేరకుండా ఒక చట్టం తీసుకురావాలని ఆయన సవాల్ విసిరారు.

# ఇది ఆరంభం మాత్రమే

- మొదటి పేజీ తరువాయి

మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని

వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# గతంలో ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం వారిని అవమానించడమే!

రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షన్లను అడ్డగోలుగా తొలగిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు. లక్షకు పైగా పెన్షన్లు రద్దు చేసి ప్రభుత్వం తన కర్కశత్వాన్ని చాటుకుందని ఆయన ఆరోపించారు. తొలగించిన పెన్షన్లను తక్షణమే పునరుద్ధరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివ్యాంగుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం దారుణమని అప్పిరెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడైనా ఇంత పెద్ద సంఖ్యలో పెన్షన్లు తొలగించారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ మానసిక వైకల్యంతో బాధపడుతోందని... అందుకే లక్షలాది మంది దివ్యాంగుల ఉసురు తీస్తున్నారని ఆయన విమర్శించారు. పల్నాడు జిల్లాలో పెన్షన్ కోల్పోయిన రామలింగారెడ్డి మరణాన్ని ప్రభుత్వ హత్యగా పరిగణిస్తున్నామని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. లక్షల కోట్ల రూపాయల అప్పులు చేస్తున్న ప్రభుత్వం, కనీసం దివ్యాంగులకు పెన్షన్లు కూడా ఇవ్వలేకపోతోందని అప్పిరెడ్డి దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్కరికైనా కొత్తగా పెన్షన్ ఇచ్చారా? కనీసం నడవలేని స్థితిలో ఉన్నవారికి కూడా పెన్షన్లు ఎలా తొలగించగలిగారు? అని నిలదీశారు. గతంలో దివ్యాంగులకు ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన ధృవపత్రాలను ఇప్పుడు కాదనడం ఆ వైద్యులను అవమానించడమేనని అన్నారు. మూడు హెలికాప్టర్లలో తిరిగే ప్రభుత్వ పెద్దలకు పేదల కష్టాలు కనిపించడం లేదని అన్నారు. దివ్యాంగులను ఆదుకునేందుకు తమ పార్టీ నాయకురాలు ఉషశ్రీ చరణ్ ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూసి పెన్షన్లను నిలిపివేయడం దుర్మార్గమని, ఈ విధానాన్ని వెంటనే మార్చుకోవాలని ఆయన హితవు పలికారు.

# కోనసీమకు కేరళ కళ... పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

సౌందర్యాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోనసీమకు ఇప్పటికీ రైల్వే లైన్ సౌకర్యం లేకపోవడం అత్యంత దురదృష్టకరమని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగి ఉన్న సమయంలోనే రైల్వే లైన్ కోసం సర్వే జరిగిందని ఆయన గుర్తుచేశారు. కొంకణ్ రైల్వే తరహాలో ఇక్కడ కూడా అభివృద్ధి పనులు చేపడితే ఈ ప్రాంతం అన్ని విధాలా ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. అలాగే, రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై దేవాదాయ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని మాధవ్ సూచించారు. దేశ ప్రజలంతా 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం దిశగా అడుగులు వేయాలని, స్వదేశీ వస్తువుల కొనుగోలును ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆటో కార్మికులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన భరోసా ఇచ్చారు.

# ఆ విషయంలో అంబటి రాంబాబుకు ఆస్కార్ ఇవ్వొచ్చు

- మొదటి పేజీ తరువాయి

పిలవడం సిగ్గుచేటని విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. "జలవనరుల శాఖ మంత్రిగా పనిచేసినప్పటికీ అంబటికి పోలవరం ప్రాజెక్టుపై కనీస అవగాహన కూడా లేదు. మా పార్టీలోని సాధారణ కార్యకర్తలకు ఉన్న పరిజ్ఞానం కూడా ఆయనకు కొరవడింది" అని వ్యాఖ్యానించారు.

గత వైసీపీ ప్రభుత్వ అసమర్థ విధానాల వల్లే పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని నిమ్మల రామానాయుడు ఆరోపించారు. "ఆనాడు వారు చేసిన పాపం వల్ల ఈరోజు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ నష్టానికి వారే పూర్తి బాధ్యత వహించాలి" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో తమ ఉనికిని కాపాడుకోవడం కోసమే వైసీపీ నేతలు నిరాధారమైన సవాళ్లు విసురుతున్నారని ఆయన విమర్శించారు.

# అమెరికా 50 శాతం సుంకాలు... నేడు పీఎంవోలో కీలక సమావేశం

- మొదటి పేజీ తరువాయి

ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది.

"చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.



అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జునుడు, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం జిల్లా పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలి

- సీఎం పర్యటన కోసం ఎస్కే యూనివర్సిటీ వద్ద
రాప్తాడు మండల కేంద్రం వద్ద వద్ద స్థల పరిశీలన చేసిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 25 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో సీఎం పర్యటన కోసం స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. సోమవారం సీఎం పర్యటన కోసం అనంతపురం పరిధిలోని ఎస్కే యూనివర్సిటీ వద్ద (అనంతపురం – కదిరి జాతీయ రహదారి పక్కన), రాప్తాడు మండల కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు స్థల పరిశీలన చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల తహసిల్దార్లు మోహన్ రావు, విజయకుమారి, ఎస్సై విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల పెన్ పవర్ ఆగస్టు 25 :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి సందర్భంగా స్థానిక కల్పన సెంటర్ వివేకానంద విగ్రహం దగ్గర భాష్యం స్కూల్ మరియు టాటా ఏఐఏ వారు నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ... అనంతరం ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మట్టి వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయిన్నారు. కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ లాయర్ రామచంద్ర రావు , బనగానపల్లి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి , నంద్యాల శ్రీనివాసులు , మధుర స్వీట్స్ చైర్మన్ లింగా రెడ్డి , ఆర్గనైజేషన్ సెక్రెటరీ దూదేకుల రాజా హుస్సేన్ , భాష్యం స్కూల్ జెడ్ఈవో అనిల్ కుమార్, కర్నూలు డివిజన్ ఇంచార్జి శ్రావణ్ కుమార్ , ప్రిన్సిపాల్ హాలిమ , టాటా ఏఐఏ అసిస్టెంట్ మేనేజర్ బాలరాజు, శ్రీనివాసులు, శివ సుబ్బయ్య , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ముస్తపల్లె రైతుసేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్





**ఆత్మకూరు, పెన్ పవర్ ఆగస్టు, 25 :** మండలంలోని రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ ఆత్మకూరు మండలం, ముస్తపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రం, వసుంధర ఎరువుల దుకాణంలో నిల్వ ఉంచిన యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందన్నారు. యూరియా సరఫరాలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి యూరియా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పంటకు సరిపడా యూరియా మాత్రమే వాడాలని యూరియాను అధిక మోతాదులో వాడి పంట దిగుబడి కోల్పోరాదన్నారు. ప్రభుత్వం ఏ సీజన్‌కు సంబంధించి ఆ సీజన్లో రైతులకు సరిపడా యూరియా అందజేయడం జరుగుతుందని రైతులు రబి సీజన్‌కు సంబంధించి ముందుగానే యూరియా తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యూరియా సక్రమంగా సరఫరా చేయాలని ఆర్ఎస్కే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## అర్జీదారులు సంతృప్తి చెందేలా
# నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

### – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి – అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**కడప పెన్ పవర్ ఆగస్టు 25 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్‌లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి.వివిధ శాఖల ద్వారా అందిన ఆన్లైన్ అర్జీలను చాలా మంది అధికారులు ఇంకా ఓపెన్ చేయడం లేదని ఇలాంటివి మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. 48 గం లో అధికారులందరరూ వివరణ ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు.వచ్చే సోమవారం లోగా పెండింగ్ లో ఉన్న అర్జీలను నాణ్యతతో పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

1) బి. మఠం మండలం మల్లే పల్లి గ్రామానికి చెందిన ఎన్ రాజు మా ఊరు నందు సొంత భూమి ఉందని ఆ భూమిని ఆక్రమించారని తగు విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు.

2) ఆర్ఎస్ కొండాపురం మండలానికి చెందిన

గంగా ప్రసాద్ మా సొంత భూమినీ 22ఎ కింద ఆన్లైన్లో చూపించారని, విచారణ జరిపించి 22ఎ కింద తొలగించి మా భూమి మాకు రిజిస్ట్రేషన్ చేయించగలరని కోరుతూ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రిమ్స్ రంగస్వామి,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు జరక్కూడదు

### – జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 25 :** మెగా డిఎస్సీ అభ్యర్థులకు సంబంధించిన సర్టిఫికేట్ వెరిఫికేషన్‌లో ఎలాంటి పొరపాట్లు ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం నన్నూరు టోల్ ప్లాజా వద్ద శ్రీనివాస బీఎడ్ కాలేజీ, రాఘవేంద్ర బీఎడ్ కాలేజీ లో మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు సంబంధించి చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీఎస్సీ వెరిఫికేషన్ కేంద్రాలకు సర్టిఫికెట్ల పరిశీల నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఏ చిన్న సమస్య ఎదుర్కొనడానికి వీల్లేదన్నారు. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలకు అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల ధ్రువీకరణ కీలకమైనదని, క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సబ్జెక్టు వారీగా ఏర్పాటు చేసిన గదులను కలియదిరిగి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు...ఉమ్మడి జిల్లాల్లో ఎంతమంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనలో వచ్చే ఇబ్బందులు, వాటిని ఎలా అధిగమించాలో కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2600 అభ్యర్థులు ఎంపికయ్యారని, సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం 54 బృందాలను ఏర్పాటు చేశామని, అదనంగా మరో కొన్ని బృందాలు ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి కలెక్టర్ కి వివరించారు. ఎంపిక జాబితా రాష్ట్రం నుంచి విడుదల కావలసిన నేపథ్యంలో ఏ క్షణాన వెరిఫికేషన్ కు ఆదేశాలు అందుతాయో వెంటనే నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని డిఇఓ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, నంద్యాల డిఈవో జనార్దన్ రెడ్డి, డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా అభిప్రాయ సేకరణను వేగవంతం చేయండి

### – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు, 25 :** ప్రజా అర్జీలను వేగవంతంగా జాగ్రత్తగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా అభిప్రాయ సేకరణకు సంబంధించి బండి ఆత్మకూరు, నందికొట్కూరు, నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె, చాగలమర్రి మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చూడాలన్నారు.


రీఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారుడి సంతృప్తి పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు :**

1. కోయిలకుంట్ల మండలం, వల్లంపాడు గ్రామానికి చెందిన కత్తి వెంకట సుబ్బయ్య తనకు 44 శాతం వైకల్యం ఉందని తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2. రుద్రవరం మండలం, కోటకొండ గ్రామానికి చెందిన జె.రోజమ్మ వారికి 22/2బి సర్వే నెంలో రెండు ఎకరాల పొలం ఉందని, కానీ ఆన్లైన్ లో ఒక ఎకరా పొలం వేరే వ్యక్తి పేరు మీద నమోదు అయ్యిందని తమ పొలాన్ని తమకు ఇప్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

3. బేరంచర్ల మండలానికి చెందిన ఆర్.నాగమ్మ తన భర్త చనిపోయి సంవత్సర కాలం అయ్యిందని తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసేలా చూడాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 334 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ప్రతి ఒక్కరూ ఒత్తిడి లేని ప్రశాంత మైన జీవితాన్ని కోరుకుంటారు .మనలో చాలా మంది అంతులేని ఆనందాల కోసం, అహంకారం తృప్తి చెందటం కోసం పరుగులు పెడతారు.ఆనందం కోసం వారు పడే ఆరాటం ఏమాత్రం మంచి చేయదు, సరికదా,వారి పురోభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తుంది.ఇది కాలక్రమేణా తీవ్ర మనస్థాపాన్ని కలిగిస్తుంది. ఉన్నతమైన ఆకాంక్షలు లేదా ఆదర్శాలు పై దృష్టి పెడుతూ ఏకాగ్రతను పెంచే ధ్యానాన్ని క్రమం తప్పకుండా చేయడమనేది అశాంతిని తగ్గించుకోవడానికి ఉన్న ఏకైక మార్గం అని నా అభిప్రాయం.

(పవర్ ఆఫ్ పారడాక్స్-దాజీ పార్ట్ 4)

## ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం ప్రమాణ స్వీకారం





**కడప పెన్ పవర్ ఆగస్టు 25 :** కడపలోని కాలువ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం చైర్మన్ టి.కృష్ణ రెడ్డి, డైరెక్టర్ల ఆకుల గోపినాథ్,వల్లెపు లక్షిదేవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్&కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతు సేవా సంఘం రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేట్ సుబ్బా రెడ్డి రమణ,తోట వెంకటసుబ్బయ్య,మోడమీద పల్లి సురేష్, రైతులు,సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఇల్లూరు శివ శంకర్ రెడ్డి





**కమలాపురం పెన్ పవర్ ఆగస్టు 25 :** చింతకొమ్మదిన్నె సహకార బ్యాంకు వద్ద వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా ఇల్లూరు శివ శంకర్ రెడ్డి, ఇద్దరు డైరెక్టర్లు చప్పిడి వెంకటరమణ, గంగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రైతులు,మహిళలు పెద్ద ఎత్తున, అలాగే బ్యాంక్ అధికారులు, పాల్గొన్నారు.

## "రాయచోటి సబ్ జైలు విజిట్"






**రాయచోటి పెన్ పవర్ ఆగస్టు 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కమలాపురం నియోజకవర్గం

### - ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి - త్వరలో మరిన్ని బాధ్యతలు...?





**కమలాపురం పెన్ పవర్ ఆగస్టు 25 :** కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి నిత్యము తనదైన శైలిలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తమ యొక్క నియోజక వర్గంలో వివిధ రకాలైనటువంటి అభివృద్ధి కార్యక్రమాలు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో వారి అడుగుజాడల్లో కమలాపురం నియోజకవర్గ ప్రజల యొక్క అభివృద్ధి తమ యొక్క ధ్యేయముగా ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి నిత్యం వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడుతూ ఔరా అంటూ ప్రజలు యొక్క మన్ననలు పొందుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతకై నిత్యము తన తండ్రి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి పెద్దాయన సారథ్యంలో రైతుల అభివృద్ధి ధ్యేయంగా రైతులందరూ వరుస కట్టి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్న మన ఎమ్మెల్యేకు ప్రతి గ్రామంలోనూ ఎటు చూసినా జనసంద్రమే కనపడుతున్నది.

అంతేకాకుండా మన గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు దృష్టిలో యువ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత కార్యక్రమంలో వరుసలో మన కమలాపురం యువ కిరీటం జిల్లాలో ప్రముఖ స్థానం వరిస్తుందని, ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులలో, కార్యకర్తలలో ,ప్రజలలో రైతులలో గుసగుసలు వస్తున్నట్లు కాస్తంత వినికిడి... ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం లో కమలాపురం ఎమ్మెల్యే మన కృష్ణ చైతన్య రెడ్డి తో మంచి గుర్తింపు వస్తుందని ప్రజలందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శారీరక బలం, ఆర్థిక బలం లేదా సంబంధాల యొక్క శక్తి ఇలా...

### ఏదైనా ఇతర సామర్థ్యాలను, మన విచక్షణా శక్తి లేకుండా సరిగ్గా ఉపయోగించుకోగలమా? : సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి



Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS

కడప పెన్ పవర్ ఆగస్టు 25 : ఇబ్బందులను ఎదుర్కోవడం ఒక ఊరిలో ఒక వడ్రంగి ఉండేవాడు. అతను శారీరికంగా, మానసికంగా కూడా చాలా బలమైనవాడు. సమీపంలోని పట్టణానికి చెందిన ఒక ధనవంతుడు గృహోపకరణాలు తయారు చేయమని అతనిని ఒకరోజు తన ఇంటికి పిలిచాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి వచ్చేసరికి సాయంత్రం అయింది. బస్సు అతన్ని ఊరి బయట దింపింది. పని చేసినందువల్ల వచ్చిన డబ్బు సంచిని చేతిలో పట్టుకుని, చలిగా ఉండటం వలన శాలువా కప్పుకుని ఉన్నాడు. ఆపై నిశ్శబ్దంగా ఒక నిర్జన రహదారి గుండా ఇంటికి బయలుదేరాడు. కొంతదూరం వెళ్లగానే ఒక్కసారిగా ఓ దొంగ అతనిని అటకాయించాడు. వడ్రంగి కంటే దొంగ చాలా బలహీనంగా కనబడుతున్నా, అతని చేతిలో తుపాకీ ఉండడం వలన ఇప్పుడతనే బలవంతుడు. వడ్రంగి అతని వైపు చూడగా, దొంగ, "నీ వద్ద ఉన్నవన్నీ నాకు ఇచ్చెయ్యి, లేకపోతే నేను నిన్ను కాల్చివేస్తాను" అన్నాడు. వడ్రంగి తన సంచిని దొంగకు ఇస్తూ, "సరే, ఈ డబ్బు నువ్వే ఉంచుకో, కానీ ఇంటికి వెళ్లిన తర్వాత నా భార్యతో ఏమి చెప్పను.. నేను జూదం ఆడి, డబ్బు పోగొట్టుకున్నాను అని ఆమె అనుకుంటుంది.

కాబట్టి నువ్వు ఒక పని చెయ్యి, నీ తుపాకీ గుండు పేల్చి, నా టోపీలో ఒక రంధ్రం చెయ్యి, అప్పుడు నా భార్య నేను దోపిడీకి పాల్పడినట్లు నమ్ముతుంది", అన్నాడు. ఆ దొంగ టోపీని పేల్చి, వెళ్లిపోయేంతలో, వడ్రంగి, "ఇంకో పని చేయి, నన్ను దోచుకున్నది దొంగల ముఠా అని నా భార్యకు తెలిసేలాగా.... ఈ శాలువలో కూడా 4-5 రంధ్రాలు చేయి, లేకపోతే ఆమె నన్ను ఒక పిరికివాడిగా భావిస్తుంది" అన్నాడు. దొంగ సంతోషంగా తన తుపాకీతో శాలువాను కూడా 4, 5 సార్లు కాల్చాడు. దీని తరువాత, వడ్రంగి తన కోటు కూడా తీసి, "దీనిలో కూడా ఒకటి లేదా రెండు రంధ్రాలు చెయ్యి, తద్వారా నేను నిజంగా చాలా ధైర్యంగా పోట్లాడానని మా గ్రామస్తులందరూ ఖచ్చితంగా తెలుసుకుంటారు."దానికి దొంగ, "ఇక ఆపు! ఈ తుపాకీలోని గుళ్ళు అయిపోయాయి" అన్నాడు. అది విన్న వడ్రంగి ముందుకెళ్లి దొంగను గట్టిగా పట్టుకుని, "నాకు కావలసినదీ అదే. నీ బలం ఈ తుపాకీ మాత్రమే. ఇప్పుడు ఖాళీ అయిపోయింది, నువ్వు నాపై ఇంక ఒత్తిడి చేయలేవు. నా డబ్బు నాకు ఇచ్చేయ్, లేకపోతే..." అని బెదిరించాడు. దీంతో ఖంగు తిన్న దొంగ! వెంటనే ఆ సంచిని వడ్రంగికి తిరిగి ఇచ్చి ప్రాణాల కోసం పరిగెత్తాడు. తన విచక్షణను సరిగ్గా ఉపయోగించినందువల్ల వడ్రంగి యొక్క బలం ఉపయోగపడింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల నుండి కూడా మన విచక్షణా శక్తి మనల్ని సులభంగా బయటపడేయగలదు. కావలసింది ఈ విచక్షణా శక్తిని పెంపొందించుకోవడమే!! ఆధ్యాత్మికతలో మొదటి మెట్టు విచక్షణతోనే ప్రారంభమవుతుంది. ఏది ఒప్పో, ఏది తప్పో, ఏది మంచిదో, ఏది చెడో, ఏది లాభమో, ఏది హాని చేస్తుందో, ఏది నన్ను ముందుకు నడిపించేదో, ఏది వెనక్కి లాగేదో తెలుసుకోవడం ఇలా.... వాటి మధ్య తేడాను గుర్తించగల సామర్థ్యం, మొదటి నుండీ మనలో మేల్కొనాలి.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

### ఎ,బి, సి క్యాంప్ క్వార్టర్స్‌లో అనధికారికంగా నివాసం

# ఖాళీ చేయించేందుకు చర్యలు






**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 25 :** కర్నూలు నగరంలోని ఎ, బి,సి క్యాంప్ క్వార్టర్స్‌లో అనధికారికంగా నివాసం ఉన్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయ ణమ్మ తెలిపారు. సోమవారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో ఆర్ అండ్ బి, మున్సిపల్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ శాఖ అధికారులతో డీఆర్వో ఈ అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏ, బి, సి క్యాంపుల్లో అనధికారికంగా నివాసం ఉన్న వారిని ఖాళీ చేయించేందుకు ఆర్ అండ్ బి, మున్సిపల్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ శాఖ అధికారులతో మూడు టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంతకుమునుపే ఏ, బి, సి క్యాంపుల్లో ఆర్ అండ్ బి అధికారులు, తహసీల్దార్ల ద్వారా అనధికారికంగా నివాసం ఉన్నవారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆ నోటీసుల మేరకు వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, ఖాళీ చేయని పక్షంలో క్వార్టర్స్ కు విద్యుత్, నీటి సరఫరా తదితర సౌకర్యాలను బంద్ చేసి, సెప్టెంబర్ 8వ తేదీ నుంచి అనధికారికంగా నివాసం ఉన్న వారిని ఖాళీ చేయించేందుకు సమావేశంలో నిర్ణయించినట్లు డిఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, ఏవో శివరాముడు, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి హాస్పిటల్ ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



**కడప పెన్ పవర్ ఆగస్టు 25 :** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి గారు సోమవారం నాడు పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం LSUM కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు గల మానసిక వికలాంగులను కలిసి వారితో మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి వారికి తెలియజేశారు. అనంతరం లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ మనోన్యాయ్ సభ్యులు మరియు వారి యొక్క సంబంధిత ఫోన్ నంబర్లు గల బోర్డు ను ఆవిష్కరించారు. మానసిక వికలాంగుల కు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే బోర్డు నందు గల మెంబెర్స్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేస్తే వారికి కావలసిన న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అలాగే వారికి అందుతున్న ఆహార,



వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం

### జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలి

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా









**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 25 :** విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకొని వస్తాయని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో జార?ండ్ లో జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండోవ, మూడవ, నాల్గవ స్థానాలు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించి సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 19, 20, 21 తేదీలలో జార్ఖండ్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కర్నూలు జిల్లాకు చెందిన ఎస్ఎండి వలి, కౌశిక్, ఆరిఫ్ భాష, టి.ప్రణీత, జై సాయి పల్లవి, అనిత, ఎం శ్రావణి లు పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రెండోవ, మూడవ, నాల్గవ స్థానాలు సాధించినందుకు కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాలు జిల్లాకు గౌరవం తీసుకొస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడలతో పాటు విద్యలోనూ అద్భుత ప్రతిభ కనబర చాలని కలెక్టర్ విద్యార్థులను సూచించారు.. అదే విధంగా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సహకరిస్తుందని కలెక్టర్ తెలిపారు. విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ లోకేష్ ఆర్డిన సెక్రటరీ వేణుగోపాల్, జాయింట్ సెక్రెటరీ రేష్మ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ





**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 25 :** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసే విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి హాని జరిగిందని, అందువల్లప్ర జలు పర్యావరణానికి హాని జరగకుండా మట్టి వినాయకులను పూజించాలని కోరారు.. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన 800 మట్టి వినాయకుల విగ్రహాలను కలెక్టర్ కార్యాలయంలో పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగింది. ముందుగా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ మరియు పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రజలకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడానికి గాను అనేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా 3000 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి కలెక్టరేట్ లో 800 విగ్రహాలు ఉచితంగా పర్యావరణహిత సంచిలో అందజేశామని తెలిపారు.కర్నూలు సి- క్యాంప్ సెంటర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం దగ్గర 2200 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డిఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, డిడి మైన్స్ రాజశేఖర్,జెడ్ఎం ఇండస్ట్రీస్ మధు సూదన్, ఏవో శివరాముడు, సూపరింటెంట్ వెంకటేశ్వర్లు, పిసిబి పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, పిజిఆర్ఎస్‌కు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం : మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం, పెన్ పవర్, ఆగస్టు 25 :** జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. – అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం సాయంత్రం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. – ఈ సందర్భంగా మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతూ డీఎస్సీ సమావేశం ఎలా చేయాలనే అంశంపై ముందుగానే ఈఆర్ఎన్ఎస్టి మరియు యంగ్ ఎల్ఎల్పి కన్సల్టెన్సీ ద్వారా ప్రజెంటేషన్ మెథడాలజీ తయారు చేశామని, దానికి అనుగుణంగానే ఈ సమావేశం నిర్వహించామన్నారు. ప్రజెంటేషన్ మెథడాలజీ బాగుంటే రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరతామన్నారు. సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధుల నుంచి తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలు రాష్ట్రమంతా రాబోతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయని, వాటి ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందన్నారు. వెంటనే పరిశ్రమలు గ్రౌండ్ అయ్యే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారని, అందుకు అనుగుణంగా పరిశ్రమలన్నీ గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సత్యసాయి జిల్లాకు ఎక్కువగా పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందని, ఎందుకంటే బెంగుళూరు సరిహద్దుగా ఉండడం సత్యసాయి జిల్లాకు కలిసివచ్చిందని, మౌలిక సదుపాయాలు మరింత పెరిగితే పెద్ద ఎత్తున పరిశ్రమలు అనంతపురంలో కూడా పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉందన్నారు. ఆ దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన లేఖలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని పరిష్కరించే బాధ్యత అధికారులు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు అందజేసిన సమస్యలను 90 శాతం పైగా పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ లో దేశంలో రాష్ట్రం నెంబర్ వన్ గా ఉంటే, దేశంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను అభినందించారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ పార్కులను 175 ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డిఆర్సి మీటింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముందుగా సమావేశంలో ప్రభుత్వం హంద్రీ నీవా కాలువ వెడల్పు పనులను రికార్డు స్థాయిలో 100 రోజుల్లో పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించడం ఒక గొప్ప కార్యక్రమం అని తీర్మానం ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు ప్రభుత్వం అంకితభావాన్ని, అధికారుల మంచి పని తీరుని అభినందించారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఎన్పిసిఐ పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. ఎన్పిసిఐ లింక్ పెండింగ్ పూర్తి చేసుకోవాలని, ఆధార్ నెంబర్ ఈకేవైసీ చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ జేడిని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బందిని పెట్టి రైతుల వద్దకే వెళ్లి ఈకేవైసీని చేయించాలన్నారు. మండలానికి కనీసం ఐదు కిసాన్ డ్రోన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. యూరియాను గత ప్రభుత్వంలో చివరి సీజన్ కి 22,000 మెట్రిక్ టన్నులు కేటాయించగా, ఈ ఖరీఫ్ సీజన్ కి గత ప్రభుత్వం కన్నా ప్రస్తుత ప్రభుత్వం సుమారు 5వేల మెట్రిక్ టన్నులకుపైగా ఎక్కువ కేటాయించిందన్నారు. గత ఏడాది కంటే పంట సాగు తగ్గిపోయినా, ఇంతకుముందు కంటే 5,000 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా తమ కూటమి ప్రభుత్వం కేటాయించినా ఎక్కడ యూరియా తక్కువ వస్తుంది అనేది తెలుసుకోవాలన్నారు. ఏ ఏరియాలో ఎంత యూరియా అవసరముంది, ఎంత కేటాయించారు అనేది సరిచూసుకుని బఫర్ తగినంత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు ఏజెన్సీల కన్నా ఆర్ఎస్కే, డిసిఎంఎస్ ల ద్వారా మరింత ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం యూరియా అవసరానికి మించే కేటాయించిందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడ యూరియా కొరత రాకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించాలని, యూరియా కొరత రాకూడదని, ఏ రైతుకు యూరియా దొరకలేదు అనేది రాకూడదన్నారు. యూరియాను విచ్చలవిడిగా వాడరాదని ఏ పంటకు ఎంత వాడాలి అనే దానిపై పాంప్లెట్ల ద్వారా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ మానిటర్ చేయాలన్నారు. ఎక్కడైనా అక్రమాలు జరిగాయని దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏ సొసైటీ కూడా తప్పు చేయడానికి వీలులేదని, యాదృచ్ఛికంగా రికార్డులు తనిఖీ చేయాలని, ప్రతి రైతుకు యూరియా అందేలా చూడాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ప్రతి అర్హులైన రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ఇస్తున్నామని, అర్హులు ఎవరైనా ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. ఏపీఎంఐపీ కింద డ్రిప్ ఇరిగేషన్ లో జాతీయస్థాయిలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో నిలిచారన్నారు. తమది పని చేసే ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజు రాష్ట్ర సచివాలయంలో కూర్చుంటున్నారని, వారానికి రెండు రోజులు క్షేత్రస్థాయికి తిరుగుతున్నారన్నారు. ప్రతి శాఖ పరిధిలో సాధించిన ప్రగతిపై పాత్రికేయుల సమావేశాలు పెట్టాలని, ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. జిల్లాకు సంబంధించి ప్రధానమైన సమస్యలను ఫాలోఅప్ చేయడానికి అమరావతిలో ఒక అధికారిని జిల్లా కలెక్టర్ నియమించాలని, అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని పని చేసేందుకు తగిన ఏర్పాటు చేయాలన్నారు. సూక్ష్మ బిందు సేద్యం అమలులో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ అని, దేశంలో అనంతపురం జిల్లా నంబర్ 2 గా నిలిచిందని, ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రాజెక్టుల పెండింగ్ అంశాలను రానున్న 3 లేదా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయడానికి సుముఖంగా ఉన్నారన్నారు. జిల్లాలో బిటిపీ ప్రాజెక్టు, అప్పర్ పేరూరు, మడకశిర కెనాల్, తదిత ప్రాజెక్టులను మూడు నాలుగు ఏళ్లలో పూర్తి చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను ఒక స్టేజిలోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని, తక్కువ నిధులతో ఎక్కువ ప్రయోజనం కలిగే వాటిని పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి చెరువుకు నీరంధించాలని, అత్యధిక ప్రాధాన్యత తీసుకొని ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. అనంతపురం జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలో హంద్రీనీవా కాలువ, మడకశిర కెనాల్, బిటిపి ప్రాజెక్టులు, అన్నిటిని పూర్తిచేసే వరకు ఈ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో హెచ్.ఎల్.సి కెనాల్ పై కూడా నిర్లక్ష్యం చేశారని, కూటమి ప్రభుత్వం అత్యవసరంగా 35 కోట్ల రూపాయలతో పనులు చేసి పూర్తి సామర్థ్యంతో నీరుని తీసుకొస్తున్నామన్నారు. భూసేకరణకు 300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలిగితే 10 టీఎంసీల నీరు పిఏబిఆర్ డ్యామ్ లో నిల్వ చేయవచ్చని, ఇందుకోసం సిడబ్ల్యుసి చేత ఐదు కోట్లతో సర్వే చేస్తున్నామని, వారు నిర్ధారించిన మరుక్షణం 300 కోట్లు మంజూరు చేస్తామన్నారు. తుంగభద్ర డ్యాం గేట్ల కోసం 40 కోట్ల రూపాయలు కేటాయించామని, టెండర్లు పిలిచామని, ఒక్కసారి సీజన్ అయిపోగానే గేట్లు మొత్తం మార్చి వేస్తామని, ఇది తాము చేస్తున్న కృషి అన్నారు. పీఎం ప్రోగ్రాం– ధన ధాన్య ప్రధానమంత్రి కృషి యోజన కింద వ్యవసాయ శాఖ సంబంధించి మన ఉమ్మడి అనంతపురము జిల్లా ఎంపిక అయిందన్నారు. దీని కింద 36 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లా రుణం తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నామని, జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా కూలీగా పని చేస్తామన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అప్పులు వడ్డీలకు సరిపోతాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకున్న ఇమేజ్ ద్వారా కేంద్రం నుండి నిధులు వస్తున్నాయని, రాష్ట్రాన్ని గాడినపెట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు. డీఎస్సీ, తల్లికి వందనం ఏడాదిలోపే పూర్తి చేసామని, డీఎస్సీ కింద ఉద్యోగుల నియామకాలు పారదర్శకంగా చేపడతామన్నారు. అన్ని శాఖల అధికారులకు వారి సబ్జెక్టులపై అవగాహన కల్పించుకోవాలని, కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ ను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, డిఆర్డీఏ పీడి శైలజ, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 25 :** అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్–పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్‌లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్‌లో లేకుండా ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్‌లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం



**అనంతపురం పెన్ పవర్ ఆగస్టు 25 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ (డిఆర్సీ) సమావేశం గౌరవ జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ గారి అధ్యక్షతన నిర్వహణ... సమావేశంలో పాల్గొన్న గౌరవ రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు, హిందూపురం ఎంపీ పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, డిఆర్డీఏ పీడి శైలజ, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రిశేఖర్, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను వినియోగించి.. పర్యావరణాన్ని పరిరక్షించండి..!!

జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప, పెన్ పవర్ ఆగస్టు 25 :** గణేష్ ఉత్సవాల్లో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి.. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గణేష్ ఉత్సవాల్లో పర్యావరణ సహిత మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంచేలా రాష్ట్ర పర్యావరణ నియంత్రణ మండలి వారు రూపొందించిన పోస్టర్ లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు జిల్లా కలెక్టర్‌కు మట్టి వినాయకుడి ప్రతిమను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మట్టివిగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన పెంచేలా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ (పిఓపి) విగ్రహాలను వాడడం వల్ల చెరువులు, నదులు, ఇతర జల వనరులు కాలుష్యం అవుతున్నాయన్నారు. తద్వారా ఎన్నో రకాల జీవరాశులకు ప్రాణ హాని కలుగుతోందన్నారు. ఈ విపత్తును నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహనతో గణేష్ ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. మట్టి విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు.. భవిష్య తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ఇంజనీర్ సుధా కురుబ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారద, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, తదితరుల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరులో గ్రీవెన్స్ డే...

**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 25 :** స్థానిక కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ జి.విద్యాదరి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి సమక్షంలో, వైద్య ఆరోగ్యశాఖ స్టేట్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు గ్రీవెన్స్ డే రోజు కలెక్టరేట్లో ఆఫీస్ నందు పని చేయు ఆడవారి వయసు 20–49 సంవత్సరాల వారికి వారానికి ఒక్కరోజు ఐరన్ మాత్రలు ప్రత్యక్షంగా మింగించాలని ఆదేశించారు. తద్వారా రక్తహీనత లేని సమాజ స్థాపనకు నాంది పంపుదామని , వ్యాధి నిరోధకత పెరుగుదలతో అంటువ్యాధులు దరిచేరకుండా కాపాడుకోవచ్చని స్త్రీలు అందరూ ఆరోగ్యంగా ఉందామని తెలియజేస్తూ ఈరోజు జిల్లా సచివాలయ కార్యాలయంలో అందరికీ ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ పతాంజలి, డిపిఎంఓ డాక్టర్ ప్రవీణ, రాజేశ్వరి, రామ్మోహన్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు- చిన్న వయసులోనే గర్భధారణ అవగాహన ప్రచార కార్యక్రమాలు





**కడప పెన్ పవర్ ఆగస్టు 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారి సూచనలు మేరకు కడప నగరం సరోజిని ఎస్టీ కాలనీ నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్సా (గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం 2015, నల్సా (సంవాద్ – అట్టడుగు బలహీన ఆదివాసులు మరియు డినోటిఫైడ్ / సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం,) పథకం 2025, నల్సా (ఆశ అవగాహన మద్దతు సహాయం మరియు చర్య) బాల్యవివాహాలను నిర్మూలించడానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధానం 2025, గిరిజన ప్రజలలో బాల్య వివాహాలు – చిన్న వయసులోనే గర్భధారణ అంశాలపై అవగాహన కలిగించడం జరిగినది, పిల్లలు బాగా చదివించి ఉన్నత స్థానాలకు చేర్చాలి, విద్య హక్కు చట్టం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి. భారత రాజ్యాంగం, ఆర్టికల్ 21, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ – 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగలై ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మనోహర్ మరియు రవితేజ, రెడ్స్ ఎన్జీవో కోఆర్డినేటర్ రవీంద్రనాథ్ మరియు సిఎస్డబ్ల్యూ నిర్మల, పారా లీగల్ వాలంటరీ దశరథ రామిరెడ్డి మరియు గిరిజనులు పాల్గొన్నారు.

## కుప్పం నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక పార్కులకు ఆమోదం

ఎనిమిది వేల మందికి ఉపాధి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**కుప్పం, పెన్ పవర్ ఆగస్టు 25 :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పరిశ్రమలకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించాలి అని రాష్ట్ర వాణిజ్య శాఖ మరియు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ పేర్కొన్నారు. సోమవారం కడ కార్యాలయం నందు కుప్పం నియోజకవర్గంలో వివిధ పారిశ్రామిక పార్కులపై సమీక్షసమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మరమ్మత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ కార్యదర్శి మాట్లాడుతూ కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ కింద కుప్పంలో పారిశ్రామిక యూనిట్లను స్థాపించడానికి రెండు కంపెనీలకు భూమికేటాయించడం జరిగింది. అందుకు కావాల్సిన మౌలిక వసతులన్నీ పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక పాల ఉత్పత్తి మరియు పశుగ్రాస ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయగా, మదర్ డెయిరీ ఒక పండ్ల గుజ్జు ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర విజన్‌కు అనుగుణంగా ఉన్న ఈ కార్యక్రమాలు పేదరికాన్ని నిర్మూలించడం ఒక ముఖ్య ఉద్దేశమని తెలిపారుకుప్పం నియోజకవర్గంలో రెండు పారిశ్రామిక పార్కులకుఆమోదం లభించడం జరిగిందని తెలిపారు. ఈ రెండు పార్కులు వల్ల కుప్పం ప్రజల ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు, ఈ రెండు పారిశ్రామిక పార్కులకు అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చేపడుతున్నాడని తెలిపారు. అనంతరం కడపిడి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులు ద్వారా 8,000 ఉద్యోగాలను సృష్టిస్తాయని, స్థానిక యువతకు ఉపాధికి పెద్ద ఉపాధి దొరుకుతుందని ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఇండస్ట్రీ జిఎం సూరిబాబు, ఏపీఐఐసీ జెడ్ ఎం.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన వసతులతో చెన్నంపల్లె ఎంపీపీ పాఠశాల పునర్నిర్మాణం..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, పెన్ పవర్ ఆగస్టు 25 :** బద్వేలు మండలం చెన్నంపల్లె మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను అధునాతన వసతులతో పునర్నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బద్వేలు మండలం చెన్నంపల్లె ప్రాథమిక పాఠశాల పునర్నిర్మాణంపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బద్వేలు మండలం చెన్నంపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గదులను కోల్పోవడం జరిగిందని అందుకు సంబంధించి.. పరిహారంగా నేషనల్ హైవే వారు అందించిన మొత్తంతో పాటు... పాఠశాలకు సంబందించిన 50 ఎకరాల్లో తరగతి గదుల భవనంతో టాయిలెట్స్, అధుధునాతనంగా నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు.. అంచనా ప్రతిపాదనలు తెలియజేయాలని సమగ్ర శిక్ష అధికారులను ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మోడల్ స్కూలుకు ఉండాల్సిన అన్ని నిబంధనలను తుచా తప్పక పాటిస్తూ అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతం చేయాలన్నారు. మూడు నెలలో పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో ఓబులమ్మ, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. నిత్యానందరాజులు, ఎస్ఎస్ఏ ఈఈ గురివిరెడ్డి, ఎంపిడివో మల్లీశ్వరి, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలంలో వైద్యం అందాలి.





రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిపిఎంఓ.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 25. పెన్ పవర్.** మండలంలో రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపిఎంఓ.పి ఎల్,రఘు కుమార్. పీ,హెచ్,సి లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గురించి. వైద్యాధికారి శంకర్రావు,ను అడిగి తెలుసుకున్నారు.రోగులకు అందుతున సేవలు గురించి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలగురించి పలు సూచనలు చేసారు.ప్రస్తుతం వర్షాకాలం కావున గ్రామాలలో ఎప్పటికప్పుడు జ్వరాల సర్వేలు నిర్వహించాలని,ఆరోగ్య సేవలు రోగులకు సకాలంలో అందేలా చూడాలని సిబ్బందితో అన్నారు.అలాగే పి హెచ్ సి చుట్టు ప్రక్కల పరిశీలించి.పరి శుభ్రంగా ఉంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్వో,కృష్ణరాజు.ఎల్ టి రాము.ఫార్మసిస్ట్,సంజీవ్.హెల్త్ అసిస్టెంట్,రాధాకృష్ణ.హెచ్.వీలు. మరియు పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టాసంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ





**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 25:**కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు ను జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి గ్రామ పెద్దలు సలాది అచ్చిబాబు విరోతు అప్పారావు పెట్ల అర్జున్ రావు మజ్జి రాజు సచివాలయం సిబ్బంది మహిళలు అందరు సమక్షంలో లబ్ధిదారులకు కాపు తుంగలాం కళ్యాణ మండపంలో పంపిణీ చేశారు.

## విశాఖ పట్నంలో అరకు పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశాలు.

- విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, తోయక జగదీశ్వరి.






**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 25. పెన్ పవర్.** విశాఖపట్నం లో అరకు పార్లమెంట్ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం నాడు పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశాలు జరిగాయి. కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు,ప్రభుత్వ విప్,తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సభను ప్రారంభించారని ఆమె అన్నారు. అరకు పార్లమెంటరీ స్థానానికి సంబంధించి రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు త్రిసభ్య కమిటీ సభ్యులు,రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఇచ్ఛాపురం,ఏలూరు ఎమ్మెల్యేలు బెందాళం అశోక్,బి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది,అరకు పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రివర్యులు సంధ్యారాణి,సహచర ఎమ్మెల్యేలతో కలిసి హాజరయ్యారని ఆమె అన్నారు.విస్తృత స్థాయి సమావేశాల్లో పార్లమెంట్ కమిటీ,రాష్ట్ర కమిటీ,పార్లమెంట్ అనుబంధం కమిటీ,మండల పార్టీ అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జిలు మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు,ఎంపీపీలు,జడ్పిటిసిలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని ఎమ్మెల్యే అన్నారు.

## రేషన్ షాప్ డీలర్లతో తహసీల్దార్ సమీక్షా సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 25:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు ఎఫ్.పి షాప్ డీలర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పి4 గురించి వివరించారు. మరియు వారిని మార్గదర్శిగా నమోదు చేశారు. అలాగే ఐ వి ఆర్ ఎస్ లో వచ్చిన నెగిటివ్ ఫీడ్ బ్యాక్ గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రజల సేవలో మరింత పారదర్శకత నిబద్ధత అవసరమని సేవల నాణ్యత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 25:**సచివాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన రింతాడా సచివాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించి అక్కడి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఉద్యోగి కార్యాలయానికి కచ్చితంగా సమయానికి హాజరై సేవలందించాలి. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం మన బాధ్యత" అని పేర్కొన్నారు. అలాగే, తల్లికి వందనం ఈకేవైసీ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, పి-4 బంగారు కుటుంబాల దత్తత వివరాల రికార్డులు ఎప్పటికప్పుడు నవీకరించి అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. సచివాలయ కార్యకలాపాలపై రెగ్యులర్ గా సమీక్షలు నిర్వహించబడతాయని, నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీడీవో తెలిపారు.

## ప్రతీ ఒక్కరు మట్టి గణనాథుని ప్రతిమలనే పూజించాలి

- తీవ్ర కాలుష్యం బారినుంచి నగరానికి కాస్తంత ఊరట నిచ్చినట్టు అవుతుంది
- నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25 :**ప్రజలను కాలుష్య బారినుంచి కొంచెంలో కొంచెమైనా కాపాడటానికి ప్రతీ ఒక్కరు మట్టి గణనాథుని ప్రతిమలనే పూజించాలని,తద్వారా రోజురోజుకూ అమాంతంగా పెరిగిపోతున్న తీవ్ర కాలుష్యం బారినుంచి నగరానికి కాస్తంత ఊరటనిచ్చినట్టు అవుతుందని నగర డిప్యూటీ మేయర్,జనసేన పార్టీ రాష్ట్ర సీనియర్ నేత దల్లి గోవిందరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు,విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రాంతం లోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)61వ వార్డు పరిధిలో ఉన్న మల్కాపురం గ్రామంలో జనసేన పార్టీ వార్డు ఇంఛార్జ్ దేవన్ రాజు ఆధ్వర్యంలో మట్టి గణనాథుని ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, ఈ మహత్తరమైన వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి,జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం, సమన్వయకర్త,ఏపీయుఎఫ్ఐడీసీ డైరెక్టర్ అంగ ప్రశాంతితో కలిసి స్థానిక మహిళలు, ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను తమ అమృత హస్తాల మీదుగా పంపిణీ చేశారు,ఈ మహత్తరమైన వేడుకలో వీర మహిళలు,వీరు గృహిణులు,యువతీ యువకులు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,స్థానిక ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను మరింత అభివృద్ధి దిశగా

### ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని ఎం.పీ భరత్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25 :**విశాఖ ఎం.పీ భరత్ సోమవారం దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ గారిని చిన్న వాల్తేరు వద్ద ఉన్న రైల్వే గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎంపీ భరత్ విశాఖపట్నం రైల్వే అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలు, ఆధునిక సదుపాయాల విస్తరణతో పాటు ప్రాంతీయ కనెక్టివిటీపై పూర్తి వివరంగా చర్చించారు.ఎం.పీ భరత్ మాట్లాడుతూ,సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లాలి అని విశాఖకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు వచ్చేలా రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని, రానున్న రోజుల్లో కొత్త రైల్వే సేవలు, ఆధునిక సాంకేతికత, రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం మరింత కృషి జరగాలని కోరారు.జీఎం సందీప్ మాథుర్ గారు కూడా ఈ సందర్భంగా ఎంపీ భరత్ కి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.విశాఖ రైల్వే అభివృద్ధి ప్రజల అవసరాలకు అనుగుణంగా, భవిష్యత్ తరాలకు మేలుచేసే విధంగా కొనసాగుతుందని ఎం.పీ.భరత్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మరియు రైల్వే యూనియన్ విశ్రాంత నాయకులు చలసాని గాంధీ పాల్గొన్నారు.

## 13 వ వార్డులో త్రాగునీటి సమస్యకు పరిష్కారం




- లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- నేటి నుండి నిరంతరాయంగా తాగునీటి సరఫరా
- వార్డు పరిధిలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా:కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 25:**జివియంసి 13 వ వార్డులో కొద్ది రోజులుగా ముడసర్లోవ రిజర్వాయర్ నుండి రామకృష్ణాపురం శ్రీకృష్ణాపురం

ఎస్ఎస్ఎన్ నగర్ సెంటర్ జైల్ సర్ ప్రాంతాలకు నీటి సరఫరా లో ఉన్న సమస్యను గుర్తించి పరిష్కరించి నేటి నుండి నీటి సరఫరా యధావిధిగా కొనసాగుతుందని కార్పొరేటర్ తేలిపారు.

నీటి సరఫరాకు అంతరాయం కలిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఆమె వాటర్ వర్క్స సిబ్బందితో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ శాసనసభ్యులు వెలవపూడి రామకృష్ణ బాబు సూచనలతో వార్డులో గల పలు రేషన్ డిపోలు వద్ద స్మార్ట్ రేషన్ కార్డలు కార్పొరేటర్ పంపిణీ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 13వ వార్డు పరిధిలో 6650 స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు అయ్యాయని వాటిని రేషన్ షాపులు వద్ద లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పోత్రకొండ ధర్మారావు.జనసేన అధ్యక్షులు నీళ్ల పైడిరాజు.బిజెపి మండల కన్వీనర్ సతీష్.క్లస్టర్ ఇంచార్జ తురపూడి బాలస్వామి. మహిళా అధ్యక్షురాలు రమణి. ఒడిసెను శ్రీను బాలరాజు శ్రీనివాసరావు కృష్ణ ప్రసాద్ గురుమూర్తి. నగేష్ వెంకటేష్ కేశవరావు రాజు తదితరులు పాల్గొన్నారు.

ముడసర్లోవ నుండి దారపాలెం వెళ్లే వాటర్ లైన్ లీకేజ్ అయ్యి చిన్న ధార వస్తుంది. ఈ వాటర్ లైన్ రిపేరు పనులను ఈ రోజు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ గారు పరిశీలించి, త్వరగా రిపేర్లు పూర్తిచేసి రేపటి నుండి నీరు ఇవ్వాలని అధికారులకు ఆదేశించడం జరిగింది.

కావున రేపటినుండి ఈ ప్రాంతాలకు కొళాయి నీరు రావడం జరుగుతుందని గమనించగలరు.

## సాంప్రదాయ నృత్యాలు తో అలరించిన సదరన్ విద్యార్థులు

- మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణానికి మేలు
- మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 25 :**సదరన్ విద్యా సంస్థలలో వినాయక చవితి ఉత్సవాలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. పర్యావరణ హిత వినాయక చవితిని మట్టి వినాయకులను ఆరాధించే సత్ సాంప్రదాయాని కొనసాగించాలనే నినాదంతో ఈ ఉత్సవాలను చేస్తున్నట్లు సదరన్ విద్యాసంస్థల అధినేత సతీష్ పొన్నం తెలిపారు. ఈ వేడుకలకు విశాఖ దక్షిణ నియోజక వర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా గా విచ్చేశారు. ఇటువంటి పర్యావరణహిత సాంప్రదాయాలు పాటిస్తున్నందుకు విద్యార్థులను సదరన్ యాజ మాన్యాని



అభినందించారు. విద్యార్థినీ విద్యా ర్థులు సాంప్రదాయ నృత్యాలతో ఉత్సవా నికి కొత్త శోభ తీసుకుని వచ్చారు.
ఈ సందర్భం గా మట్టి వినాయకుల పంపిణీ చేశారు.



కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత శ్రీ జగదీష్ గారు సదరన్ ఇన్స్టిట్యూట్ అధ్యాప కులు, సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# పూజ కోసం పూజారికి రూ.10 పంపి రూ 5.99 లక్షలు దోచేశారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** చేసింది రేపు చేయకపోవటం. సీజన్ కు తగ్గట్లు.. ట్రెండ్ కు సూట్ అయ్యే కాన్సెప్టులతో మోసం చేసే విషయంలో సైబర్ నేరగాళ్ల తర్వాతే ఎవరైనా. ఎప్పటికప్పుడు కొత్త తరహాలో మోసం చేసే వారు.. తాజాగా హైదరాబాద్ లోని ఒక పూజారిని 'పూజ' పేరుతో దారుణంగా మోసం చేసిన వైనం వింటే షాక్ కు గురి కావాల్సిందే. హైదరాబాద్ లోని పాతబస్తీకి చెందిన పురానాపూల్ పూజారిని సైబర్ నేరస్తులు ఎలా ట్రాప్ చేశారన్నది చూస్తే..

సికింద్రాబాద్ మిలిటరీ ఆఫీసు నుంచి తాము ఫోన్ చేస్తున్నట్లుగా పూజారికి గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశారు. కల్నల్ సారు ఆరోగ్యం బాగోలేదని.. ఆయన కోసం పూజలు చేయాలని కోరారు. మొత్తం 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితుల అవసరం ఉందని పేర్కొన్నారు. పూజల కోసం అడ్వాన్స్ కింద రూ.3 లక్షలు చెల్లిస్తామని ఎర వేశారు వీరి ట్రాప్ గురించి తెలియని పురోహితుడు.. వారి మాటల్ని పూర్తిగా నమ్మేశారుఅడ్వాన్సుగా రూ.10 పంపిన సైబర్ నేరగాళ్లు.. వీడియో కాల్ చేసి మిగిలిన డబ్బులు పంపుతామని నమ్మించారు. కార్డు.. పిన్ వివరాల్ని సేకరించి.. పురోహితుడు పంపిన సమాచారంతో ఆయన అకౌంట్ నుంచి విడతల వారీగా రూ.5.99 లక్షలు దోచేశారు. తాను దారుణంగా మోసపోయిన వైనాన్ని గుర్తించి వెంటనే 1930కి కాల్ చేసి సమాచారాన్ని ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ సీసీఎస్ కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం లభించినా దోచేందుకు సిద్ధంగా ఉన్న సైబర్ నేరగాళ్ల విషయంలో అందరూ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం తాజా ఉదంతం చెప్పకనే చెప్పేస్తుందని చెప్పాలి.

# 'సేనతో సేనాని'.. మార్పుకోరుతున్న సేనలు.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** 'సేనతో సేనాని' పేరుతో జనసేన ఈనెల 28వ తారీకు నుంచి విశాఖపట్నంలో మూడు రోజులు పాటు విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసింది. ఈ సమావేశాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించనున్నారు. ముఖ్యంగా రెండు కీలక అజెండాలను పెట్టుకొని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బలంగా నిర్ణయించుకున్నారు.

అయితే ఈ అజండాతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు కొంత మార్పును కోరుకుంటున్నారు. దానిపై కూడా చర్చించాలనేది వారు కోరుతున్న డిమాండ్. ప్రధానంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా లేకపోవడం, గ్రామీణ స్థాయిలో పనులు చేస్తున్నప్పటికీ తమకు గుర్తింపు రావడం లేదు అనేది జనసేనలో కొన్నాళ్లుగా వినిపిస్తున్న మాట. ప్రధానంగా డామినేషన్ రాజకీయాలు జరుగుతున్నాయి అన్నది జనసేన నేతలు చెబుతున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్న నియోజకవర్గంలో కూడా డామినేట్ చేస్తున్నారని, ప్రచారం నుంచి పనుల వరకు అన్ని వారే చేయించుకుంటున్నారనేది జనసేనలో అంతర్గతంగా సాగుతున్న చర్చ.

ఇదే సమయంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైలెంట్ గా ఉండడం, కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలోనూ అధికారంలోకి తీసుకురావడంలను కీలక పాత్ర పోషించిన జనసేనకు దక్కాల్సిన విధంగా గౌరవం దక్కడం లేదన్నది వారి ఆవేదన. కానీ, పవన్ కళ్యాణ్ మాత్రం మనకు రావలసిన దానికన్నా ఎక్కువగానే గౌరవం లభిస్తోందని అంతర్గతంగా చెబుతున్నారు. ఈ రెండు అంశాల మధ్య నాయకులు తల్లడిల్లుతున్నారు. అయితే, దీనిని సున్నితంగా తీసుకోవాలని, ప్రతి విషయంలోనూ పట్టుదలతో వ్యవహరిస్తే సరికాదు అన్నది జనసేన అధినేత చెబుతున్న మాట.

కానీ, క్షేత్రస్థాయిలో నాయకులు మాత్రం దీనిపైన చర్చించి ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. సామాజిక వర్గాల వారీగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత దూకుడుగా వ్యవహరించేలా నిర్ణయాలు తీసుకోవాలన్నది కార్యకర్తలు సూచిస్తున్న మాట. దీనికి ఏ మేరకు ఈ వేదిక ఉపయోగపడుతుంది భవిష్యత్తు నిర్ణయాలకు ఏ మేరకు దోహదపడుతుందని చూడాలి. ఎన్నికల నాటికి పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసుకుంటే సొంతంగానే అధికారంలోకి రావాలన్నది కొందరు చెబుతున్న మాట. కానీ. కూటమితోనే 15 సంవత్సరాల పాటు ఉంటామని జనసేన అధినేత చెబుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తుందా లేక ఈ వేదిక కేవలం పొగడ్తలకు పరామర్శలకు మాత్రమే పరిమితం అవుతుందా అనేది చూడాలి. మరో కీలక అంశం... వివాదాస్పదమవుతున్న ఎమ్మెల్యేల తీరును ఈ వేదిక ద్వారా సరిచేయాలనేది కూడా నాయకుల నుంచి వినిపిస్తున్న మాట. ఒకరిద్దరు నాయకుల కారణంగా జనసేన పార్టీ ఇటీవల కాలంలో ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. తిరుపతి ఎమ్మెల్యే నుంచి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే వరకు ఒకరిద్దరు నాయకులు వ్యవహరిస్తున్న తీరు పార్టీకి తలనొప్పులు తీసుకొస్తోంది. ఈ సమస్యను పరిష్కరించాలని, దారి తప్పుతున్న నేతలను గాడిన పెట్టాలని కొందరు సూచిస్తున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి.

# 30 రోజుల్లో జైలు బిల్లు...జేపీసీ కి విపక్షం బాయ్ కాట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** తీవ్ర నేరారోపణలు మీద అరెస్ట్ అయి వరుసగా ముప్పయి రోజుల పాటు జైలు జీవితం అనుభవించిన వారికి 31వ రోజున పదవి ఆటోమేటిక్ గా పోతుంది. అది పధాని ముఖ్యమంత్రి మంత్రులు ఎవరు అయినా సరే ఇది వర్తిస్తుంది. ఈ బిల్లుని లోక్ సభలో కేంద్ర హెూం మంత్రి తాజాగా ప్రవేశపెట్టారు. అయితే విపక్ష సభ్యుల అభ్యంతరాల మధ్య దానిని జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీకి పంపిస్తున్నట్లుగా ప్రకటించారు. లోక్ సభ రాజ్యసభ సభ్యులు మొత్తం 31 మందితో కలుపుకుని జేపీసీని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. ఇందులో అధికార బీజేపీ ఇతర ఎన్డీయే మిత్ర పక్షాలతో పాటు విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు కూడా ఉంటారు అని ప్రభుత్వం అంటోంది. అంతా కలసి ఈ బిల్లుని సమగ్రంగా పరిశీలించి తగిన సిఫార్సులు చేస్తే తుది బిల్లుని పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ప్రవేశపెట్టాలన్నది కేంద్ర ప్రభుత్వం ఆలోచన.

**ఆదిలోనే గండి :**

అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకుని రావాలనుకుంటున్నా ఈ బిల్లు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉంది. దాంతో ఈ బిల్లు మీద కేంద్ర హెూం మంత్రి అనేక జాతీయ చానళ్ళతో మాట్లాడుతూ ఈ బిల్లు చాలా అవసరం అన్నారు. జైలు నుంచి పాలించాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదని ఆయన చెప్పుకొచ్చారు అందువల్లనే ఈ బిల్లుని తెస్తున్నామని సమర్ధించుకున్నారు. అయితే ఈ బిల్లుకు ఆదిలోనే విపక్షాలు గండి కొడుతున్నాయి. ఆ విధంగా ఎన్డీయే ప్రభుత్వానికి భారీ షాక్ ఇస్తున్నాయి.

**కాంగ్రెస్ సహా కీలక పార్టీలు నో :**

జేపీసీని బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ సహా ఇతర ఇండియా బ్లాక్ లోని పార్టీలు తాజాగా ప్రకటించడం విశేషం. పార్లమెంట్ జేపీసీలో తమ పార్టీల నుంచి ఎంపీలను ప్రతిపాదించమని సమాజ్‌వాదీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించాయని అంటున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోనికి ఆమ్ ఆద్మీ పార్టీ శివసేన యూబీటీ కూడా చేరాయి. తాము జాయింట్ పార్లమెంటరీ కమిటీని బహిష్కరిస్తున్నట్లుగా ఈ పార్టీలు అన్నీ ప్రకటించాయి. అదే విధంగా కాంగ్రెస్ తన పార్టీ ఎంపీలను పంపడానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదని ఆ పార్టీ ప్రకటించింది. ఇక ఈ బిల్లుని లోక్ సభలో ప్రవేశపెట్టిన సమయంలోనే , ప్రతిపక్ష నాయకులు దీనిని నిరసనగా వాకౌట్ చేశాయి.

**ప్రజాస్వామ్యం అణచివేత కోసం :**

ఈ బిల్లు కనుక చట్టం అయితే ప్రజాస్వామ్యం గొంతుని అణచివేస్తుందని శివసేన యూబీటీ స్పష్టంగా పేర్కొంటోంది. ఇక తాజాగా జరిగిన వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఈ వివాదాస్పదమైన బిల్లుని తెచ్చిందని అంటోంది. ఈ బిల్లును సమీక్షించడానికి ఏర్పాటు చేసిన జేపీసీ అన్నది కేవలం ఒక లాంచనం మాత్రమే అని ఆయన ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నురు. అందుకే ఈ జేపీసీలో శివసేన యుబిటి పాల్గొనదని ఆయన స్పష్టం చేశారు.

**జేపీసీ ఏర్పాటు అవుతుందా :**

నిజానికి అనేక బిల్లుల విషయంలో విస్తృత అభిప్రాయం కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీ జేపీసీని వేయడం అన్నది చాలా కాలంగా జరుగుతూనే ఉంది. అలా గతంలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లుని కూడా జేపీసీకి పంపించి ఆ మీదట పార్లమెంట్ లో చర్చకు పెట్టారు. ఈ బిల్లు కూడా అన్ని పార్టీల చర్చకు వస్తే తుది రూపంతో పార్లమెంట్ లో పెట్టాలని ఎన్డీఏ సర్కార్ ఆలోచిస్తోంది. కానీ 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందితే కేవలం నెలరోజులపాటు అరెస్టయినా ఐదు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించిన ఆరోపణలపై నిర్బంధించినా పదవులు పోతాయని విపక్షాలు అంటున్నాయి. పైగా విపక్షాలకే ఈ బిల్లు చట్టం అయితే ఎక్కువగా ప్రయోగించే ప్రమాదం ఉందని కూడా అంటున్నాయి. మరి ప్రధాన పక్షాలు లేని జేపీసీ ఏర్పాటు అవుతుందా లేదా అన్నది చూడాల్సి ఉంది

# నిర్ణయం మార్చుకున్న జగన్.. సర్కారుతో అమీతుమీ తేల్చుకోవడమేనట..!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ జనం బాట పట్టనున్నారు. వచ్చే నెలలో రాజమండ్రి లేదా కర్నూలులో వైసీపీ తరఫున నిర్వహించే ధర్నాకు జగన్ హాజరుకానున్నారు. అదేవిధంగా దసరా తర్వాత జిల్లాల పర్యటనకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటివరకు ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమం పేరిట జనంలోకి వస్తున్న జగన్.. పార్టీ పరమైన కార్యక్రమాలను అడపాదడపా మాత్రమే నిర్వహిస్తున్నారు. తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలోనే కార్యకర్తలు, నాయకులతో సమావేశమవుతున్నారు. అయితే ఇకపై క్షేత్రస్థాయిలోనూ పార్టీకి ఊపు తేవాలన్న ఆలోచనతో జిల్లాల పర్యటనకు రూట్ మ్యాప్ తయారు చేయాలని పార్టీ వర్గాలను అధినేత ఆదేశించినట్లు సమాచారం.

**రైతు సమస్యలపై పోరుబాట**

గుంటూరు మిర్చియార్డు, పొదిలిలో పొగాకు రైతులు, బంగారుపాళ్యంలో మామిడి రైతులు ఇలా ఒక్కో అంశాన్ని హైలెట్ చేస్తూ ఇన్నాళ్లు జగన్ పర్యటనలు సాగేవి. ఇదే సమయంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీజు పోరు, కరెంటు చార్జీలు, వ్యవసాయ సమస్యలపై పోరాటం వంటి కార్యక్రమాలకు జగన్ హాజరుకాలేదు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల నిర్వహణ సమయంలో ఆయన రాష్ట్రంలో ఉన్నా కూడా కేడర్ అంతా పాల్గొనేలా దిశానిర్దేశం చేశారే తప్ప, అధినేతగా జగన్ ఎక్కడా పాల్గొనలేదు. దీనికి కారణం కూటమి ప్రభుత్వానికి ఏడాది వరకు సమయం ఇవ్వాలనే. అదేసమయంలో అత్యావసర సమయాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ నేరుగా పోరాడారని చెబుతున్నారు.

**జిల్లాల పర్యటనలకు ప్రణాళిక**

ఇక ప్రభుత్వం ఏర్పడి 15 నెలల అవడం, జమిలి ఎన్నికలు జరిగితే ఏడాది ముందుగానే ఎన్నికలను ఎదుర్కోవాల్సి రావొచ్చనే అంచనాతో కార్యక్షేత్రంలోకి దిగాలని వైసీపీ అధినేత జగన్ తాజాగా నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు పాదయాత్ర చేస్తానని ఇప్పటికే ప్రకటించిన జగన్.. ఈ లోగా జిల్లాల పర్యటనలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నేరుగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి నెలా రెండు రోజుల పాటు జిల్లాల్లో గడపాలని భావిస్తున్న జగన్, ఆ రెండు రోజులు పూర్తిగా జిల్లాలో పార్టీ పరిస్థితి, కేడర్ సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

**ఇక ధర్నాల్లో జగన్**

ఇదే సమయంలో సర్కారుపై ఒత్తిడి పెంచేందుకు తాను కూడా ఇక నుంచి ధర్నా కార్యక్రమాల్లో పాల్గొనాలని జగన్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇందుకోసం వచ్చేనెలలో దివ్యాంగ పింఛన్ల తొలగింపుపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ప్రస్తుతం దివ్యాంగుల పింఛన్ల పరిశీలనకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. పింఛన్ల వడబోతకే సర్కారు ఈ విధంగా చేస్తోందని, అనర్హుల పేరిట తమ పింఛన్లను తొలగిస్తారనే భయంతో చాలా చోట్ల దివ్యాంగులు ఆందోళనలు చేస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాలకు వైసీపీ పరోక్షంగా సహకరిస్తున్నట్లు ప్రభుత్వం భావిస్తోంది. అయితే తాజాగా వైసీపీయే ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడంతో సమస్య రాజకీయంగా చర్చకు దారితీస్తోంది.

**పింఛన్ల కోతపై సీరియస్**

వచ్చేనెల నుంచి పింఛన్ల కోతపై ఆందోళనకు పిలుపునివ్వాలని భావిస్తున్న వైసీపీ.. రాజమండ్రి లేదా కర్నూలులో నిర్వహించనున్న ధర్నాలో అధినేత హాజరయ్యేలా వ్యూహం రచిస్తోందని చెబుతున్నారు. కర్నూలు జిల్లాలో వైసీపీకి బలమైన పట్టు ఉండగా, గత ఎన్నికల్లో కేవలం రెండు సీట్లకే పరిమితమైంది. రాయలసీమకు ముఖద్వారంగా చెప్పే కర్నూలులో మళ్లీ పుంజుకుంటే ఆటోమెటిక్ గా రాయలసీమపై ఆ ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు. దీంతో జగన్ పాల్గొనే తొలి పోరు కార్యక్రమానికి రాయలసీమ వేదికైతే బాగుంటుందని చర్చిస్తున్నారు. ఇదే సమయంలో కోస్తాలో ఇంతవరకు వైసీపీ అధినేత పర్యటన లేకపోవడం, గత ఎన్నికల్లో ఆ ప్రాంతంలో పూర్తిగా చతికిలా పడటంతో కేడర్ లో ఊపు తేడానికి రాజమండ్రి అయితే బాగుంటుందనే సూచనలు వస్తున్నాయి. దీంతో ఈ రెండు చోట్ల ఎక్కడ పాల్గొనాలనేది అధినేత నిర్ణయానికి వదిలేయాలని నేతలు భావిస్తున్నారు. ఏదిఏమైనా ధర్నాలకు ఇన్నాళ్లు దూరంగా ఉన్న జగన్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం ఆసక్తి రేపుతోంది.

# భారత్ - అమెరికా మధ్య ట్రంప్ మరో చిచ్చు..!



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయం భారత-అమెరికా దౌత్య వర్గాల్లో మరోసారి చర్చకు దారితీసింది. భారత వ్యవహారాలపై ఎలాంటి అనుభవం లేని, అలాగే దక్షిణాసియా దౌత్యంలో నైపుణ్యం లేని సెర్జియో గోర్ ను భారత్‌కు రాయబారిగా నియమించాలన్న ట్రంప్ ఆలోచన వివాదాస్పదంగా మారింది. అంతేకాకుండా, దక్షిణ, మధ్య ఆసియాలకు ప్రత్యేక పర్యవేక్షకుడిగా కూడా ఇతనిని నియమించడం భారత్ ప్రాధాన్యతను తగ్గించడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గోర్ నియామకంపై అభ్యంతరాలు**

కేవలం 38 ఏళ్ళ వయసున్న సెర్జియో గోర్‌కు దౌత్యపరమైన అనుభవం లేదు. అతను ప్రధానంగా ట్రంప్‌కు వ్యక్తిగత సలహాదారుగా, రాజకీయ వ్యూహకర్తగా పనిచేశారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గోర్‌కు ఉన్న అర్హత ట్రంప్‌తో అతనికి ఉన్న వ్యక్తిగత సంబంధం మాత్రమే. మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ అభిప్రాయం ప్రకారం, భారత్‌లో రాయబారిగా ఉన్న వ్యక్తిని పాకిస్థాన్‌తో కలిపి దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం భారత్ ప్రాధాన్యతను తగ్గిస్తుంది. న్యూఢిల్లీ గతంలో ఇలాంటి ప్రయత్నాలను గట్టిగా వ్యతిరేకించింది.

**గతం పునరావృతమా?**

2009లో అప్పటి అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. ఆ సమయంలో రిచర్డ్ హెూల్‌బ్రూక్‌ను భారత-పాక్-ఆఫ్ఘాన్ ప్రాంతానికి ప్రత్యేక రాయబారిగా నియమించాలని ప్రయత్నించారు. అయితే, భారత్ అభ్యంతరాల కారణంగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, హెూల్‌బ్రూక్ పదవిని కేవలం పాక్, ఆఫ్ఘాన్‌లకే పరిమితం చేశారు. ఇప్పుడు ట్రంప్ మళ్లీ అదే చరిత్రను పునరావృతం చేస్తున్నారని దౌత్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మున్ముందు సవాళ్లు**

సెర్జియో గోర్ నియామకం అమెరికా సెనేట్ ఆమోదం పొందాలి. ఇది ఒక పెద్ద సవాల్‌గా మారవచ్చు. గతంలో బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీ ఆమోదం పొందడానికే ఎక్కువ సమయం పట్టింది. గోర్ విషయంలోనూ ఇదే పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. సెర్జియో గోర్ నియామకం ద్వారా ట్రంప్ వ్యక్తిగత నమ్మకాల ఆధారంగా దౌత్య వ్యవస్థను మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది భారత్-అమెరికా సంబంధాలను బలోపేతం చేస్తుందా లేక మరింత సంక్లిష్టంగా మారుస్తుందా అనేది చూడాలి. భారత్ ఈ పరిణామాలను జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## బీసీసీఐతో చేతులు కలపనున్న కొత్త కంపెనీ..

# టీమిండియాకు స్పాన్సర్ దొరికేసినట్టే



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు స్పాన్సర్ డ్రీమ్11కు బీసీసీఐ సోమవారం (ఆగస్టు 25) గుడ్ బై చెప్పింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్ లైన్ గేమింగ్ బిల్లు 2025'కు ఆమోదం తెలపడంతో రియల్ మనీ గేమ్స్ బ్యాన్ కావడమే ఇందుకు కారణం. బీసీసీఐ, డ్రీమ్11 మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయాయని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ధృవీకరించారు. జులై 2023 నుంచి టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగుతోంది. బీసీసీఐతో చేసుకున్న కాంట్రాక్టు ప్రకారం 2023 నుంచి 2026 వరకూ టీమిండియా లీడ్ స్పాన్సర్?గా డ్రీమ్11 కొనసాగాల్సి ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదు. డ్రీమ్ 11 నుంచి విడిపోవడంతో ఆసియా కప్ ముందు భారత క్రికెట్ జట్టు కొత్త స్పాన్సర్ షిప్ ను వెతుక్కోవాల్సిన పరిస్థితి. డ్రీమ్11 నిష్క్రమణ తర్వాత రెండు కంపెనీలు బీసీసీఐతో చేతులు కలిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. టయోటా మోటార్ కార్పొరేషన్, ఫిన్‌టెక్ స్టార్టప్ భారత క్రికెట్ జట్టుకు స్పాన్సర్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. టయోటా మోటార్ కార్పొరేషన్ కంపెనీ దాదాపు టీమిండియాకు కొత్త స్పాన్సర్ కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఆసియా కప్ కోసం డ్రీమ్ 11 ఉన్న లోగోలను ఇప్పటికే టీమిండియా జెర్సీలపై ముద్రించినా వాటిని కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్ కోసం ఉపయోగించదని తెలుస్తోంది.


దేశంలోని ఏ చట్టం అనుమతించని ఏ పనిని బీసీసీఐ చేయదని.. దేశంలో అమలు చేయబడిన ఏ చట్టాలను బోర్డు ఉల్లంఘించదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా చెప్పుకొచ్చారు. 358 కోట్లకు బీసీసీఐతో డ్రీమ్11 కాంట్రాక్టు కుదుర్చుకుంది. అయితే.. ఆన్ లైన్ గేమింగ్ యాక్ట్ అమల్లోకి రావడంతో ఒక ఏడాది మిగిలి ఉండగానే డ్రీమ్11కు బీసీసీఐ గుడ్ బై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. 2023లో బీసీసీఐతో రూ. 358 కోట్ల రూపాయల ఒప్పందంతో %దీజీఖ% నుండి డ్రీమ్11 స్పాన్సర్‌గా బాధ్యతలు స్వీకరించింది.

## తొలి రౌండ్‌లోనే ఓడిన మాజీ ఛాంపియన్.. కోపంతో రాకెట్ విరగ్గొట్టిన మెద్వెదేవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** రష్యన్ టెన్నిస్ ఆటగాడు డేనియల్ మెద్వెదేవ్ కు టెన్నిస్ లో కష్టకాలం కొనసాగుతోంది. ఏడాదికాలంగా గ్రాండ్ స్లామ్స్ టోర్నీల్లో దారుణంగా విఫలమవుతున్న ఈ రష్యన్ స్టార్ ఆటగాడికి యూఎస్ ఓపెన్‌లో బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఓడిపోయి ఇంటిదారి పట్టాడు. భారత కాలమాన ప్రకారం సోమవారం (ఆగస్టు 25) ఫ్రాన్స్ ప్లేయర్ బెంజమిన్ బోంజీ చేతిలో ఐదు సెట్ల థ్రిల్లర్‌లో ఓడిపోయాడు.

3 గంటల 45 నిమిషాల పాటు సాగిన ఈ బ్లాక్ బస్టర్ పోరులో 6-3, 7-5, 6-7(5), 0-6, 6-4తో మెద్వెదేవ్ పై బోంజీ విజయం సాధించాడు.

మెద్వెదేవ్ ఈ ఏడాది జరిగిన గ్రాండ్ స్లామ్స్ లో తొలి రౌండ్ లో ఓడిపోవడం వరుసగా ఇది మూడోసారి. అంతకముందు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్ లోనూ తొలి రౌండ్ లోనే నిష్క్రమించాడు. సీజన్ తొలి గ్రాండ్ స్లామ్ లో తొలి రౌండ్ లో గెలిచినా రెండో రౌండ్ లో ఇంటిదారి పట్టాడు. 2021లో యూఎస్ ఓపెన్ ఛాంపియన్ గా నిలిచిన ఈ రష్యన్ స్టార్ ఆ తర్వాత మాత్రం ఆ జోరును కొనసాగించలేకపోయాడు. తొలి రెండు సెట్స్ ఓడిపోయిన తర్వాత సహనాన్ని కోల్పోయిన మెద్వెదేవ్ తన రాకెట్ విరగొట్టాడు. మొదటి రెండు సెట్‌లను 3-6, 5-7 తేడాతో కోల్పోయినా మూడు, నాలుగు సెట్ లను గెలిచి కంబ్యాక్ ఇచ్చాడు. మ్యాచ్



పాయింట్‌ను సేవ్ చేసి టైబ్రేకర్ లో మూడో సెట్ గెలవడం విశేషం. నిర్ణయాత్మకమైన ఐదో సెట్ లో మాత్రం ఆధిక్యంలో ఉండి కూడా మ్యాచ్ చేజార్చుకున్నాడు. నాలుగు సార్లు ఛాంపియన్, 24 గ్రాండ్ స్లామ్స్ ఛాంపియన్ నోవాక్ జొకోవిచ్ తొలి రౌండ్ ను అలవోకగా అధిగమించాడు. 6-1,7-6,6-2 తో టీన్ పై విజయం సాధించాడు.

## టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి డ్రీమ్11 ఔట్..

# అధికారికంగా ప్రకటించిన బీసీసీఐ

- టీమిండియా టైటిల్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలగిన డ్రీమ్11
- కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం ప్రభావంతో ఈ కీలక నిర్ణయం
- డ్రీమ్11తో బంధం ముగిసిందని ధ్రువీకరించిన బీసీసీఐ
- భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు ఉండవని స్పష్టీకరణ
- త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ పిలుస్తామన్న బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా






**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ టోర్నమెంట్‌కు కేవలం రెండు వారాల సమయం ఉందనగా భారత క్రికెట్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. జట్టు టైటిల్ స్పాన్సర్‌గా ఉన్న ప్రముఖ ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్11, బీసీసీఐతో తన ఒప్పందాన్ని అధికారికంగా రద్దు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ఆమోదించిన "ఆన్‌లైన్ గేమింగ్ (ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్) బిల్లు, 2025" కారణంగానే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పరిణామంపై బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా సోమవారం స్పందించారు. కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టం అమల్లోకి రావడంతో డ్రీమ్11తో తమ భాగస్వామ్యాన్ని ముగిస్తున్నట్లు ఆయన ధ్రువీకరించారు. "భవిష్యత్తులో ఇలాంటి సంస్థలతో బీసీసీఐ ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండా జాగ్రత్త పడుతుంది. త్వరలోనే కొత్త స్పాన్సర్ కోసం టెండర్ ప్రకటన ఇస్తాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ప్రస్తుతం భారత జట్టుకు టైటిల్ స్పాన్సర్ లేకుండా పోయింది.

గతేడాది జులైలో బైజూస్ స్థానంలో డ్రీమ్11, రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందంతో టీమిండియా ప్రధాన స్పాన్సర్‌గా బాధ్యతలు చేపట్టింది. ప్రస్తుతం యూఏఈలో జరగనున్న ఆసియా కప్‌కు సమయం తక్కువగా ఉండటంతో, భారత జట్టుకు కొత్త స్పాన్సర్ కోసం బీసీసీఐ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది.

# క్యూట్ హీరోయిన్ తెలుగులో ఎప్పుడు..?

మలయాళ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్ కూతురు కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్ గా తన టాలెంట్ చూపిస్తుంది. తనకు నచ్చిన పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది అమ్మడు. ప్రస్తుతం ఆమె లోక సినిమాతో ఈ నెల చివరన వస్తుంది. ప్రేమలు హీరో నెస్లన్ తో కలిసి కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ లోక సినిమాను డామినిక్ అరుణ్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాను వేఫారర్ ఫిలిమ్స్ బ్యానర్ లో దుల్కర్ సల్మాన్ నిర్మించారు.

**కొత్త లోక టైటిల్ తో..**

ఆగష్టు 28న ఈ సినిమా మలయాళంలో రిలీజ్ అవుతుండగా ఈ సినిమాను అదే రోజు తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో కొత్త లోక టైటిల్ తో ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. తెలుగులో ఈ మూవీని సితార బ్యానర్ రిలీజ్ చేస్తుంది. ఫిమేల్ సెంట్రిక్ సినిమాగా వస్తున్న కొత్త లోక మీద హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. మలయాళ సినిమాలు ఎప్పుడూ కొత్త కంటెంట్ తో సినిమాలు చేస్తారు. ఐతే ఈ కొత్త లోక కూడా కొత్త ప్రయత్నమే అని అంటుంది అమ్మడు. కొత్త లోకాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని పలకరిస్తుంది కళ్యాణి. అమ్మడు అంతకుముందు అఖిల్ తో హలో, సాయి ధరం తేజ్ తో చిత్రలహరి సినిమాలు చేసింది. ఆ తర్వాత ఎందుకో అమ్మడు తెలుగులో సినిమాలు చేయలేదు. ఆఫర్లు రాలేదా లేదా వచ్చినా కూడా కళ్యాణి చేయనని అన్నదా అని తెలియదు కానీ కళ్యాణి ప్రియదర్శన్ మాత్రం తెలుగులో అసలు కనిపించట్లేదు.

**మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్..**

కొత్త లోక సినిమా ప్రమోషన్స్ కి ఇక్కడికి వస్తే మాత్రం కచ్చితంగా తెలుగులో నటించే విషయంపై ఆమెని నెటిజెన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తారని చెప్పొచ్చు. లోక ఇంటర్వ్యూలో తనకు



ప్రణవ్ మోహన్ లాల్ బెస్ట్ ఫ్రెండ్ అని.. మా గురించి ఎవరేం అనుకున్నా కూడా మా ఇద్దరికి ఒకరంటే ఒకరం బాగా తెలుసు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని అంటుంది కళ్యాణి.

ప్రణవ్ తో కలిసి కళ్యాణి హృదయం సినిమా చేసింది. ఆ సినిమా మలయాళంలో సూపర్ హిట్ అందుకుంది. మోహన్ లాల్, ప్రియదర్శన్ బెస్ట్ ఫ్రెండ్స్ అవ్వడంతో ప్రణవ్, కళ్యాణిలు కూడా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. హృదయం సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. కళ్యాణి ప్రియదర్శన్ డబ్బింగ్ సినిమా కొత్త లోక్ తెలుగు ఆడియన్స్ ని ఏమేరకు ఇంప్రెస్ చేస్తుందో చూడాలి. రీసెంట్ గా వచ్చిన ప్రమోషనల్ టీజర్ అయితే సినిమాపై మంచి హైప్ పెంచింది. కళ్యాణి ఈ ప్రాజెక్ట్ క్లిక్ అయితే ఇదే రూట్ లో మరిన్ని సినిమాలు చేసే ఛాన్స్ ఉంటుంది.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com